





www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 09 | అక్టోబర్ | 2026 | పేజీలు: 08





# రికార్డులన్నీ కమీషనర్ ఆధీనంలోనే...!




ఎంపీడీవో స్పష్టం..!.. ఆర్టీఐ సమాచారానికి మూడేళ్ల నిరీక్షణ

ఇస్నాపూర్ కమీషనర్ వెంకట కిషన్‌రావు సమాధానం ఎక్కడ?

ఆర్టీఐ సమాచారానికి ఎదురుచూపులు

గ్రామపంచాయతీ పోయింది.. మున్సిపాలిటీ వచ్చింది.. అయినా సమాచారం జాడేది?

రాష్ట్ర సమాచార కమీషన్‌కు ఎంపీడీవో అధికారిక లేఖ

రికార్డులు మున్సిపల్ కమీషనర్ వద్దే ఉన్నాయని స్పష్టీకరణ

**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :** సమాచార హక్కు చట్టం కింద ప్రజలు కోరిన సమాచారాన్ని నిర్ణీత కాలంలో అందించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ.. ఇస్నాపూర్‌లో గత గ్రామపంచాయతీ కాలం నుంచి కొనసాగుతున్న ఒక ఆర్టీఐ వ్యవహారం సంవత్సరాలు గడుస్తున్నా కొలిక్కి రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇస్నాపూర్ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో కోరిన సమాచారానికి సంబంధించి సుమారు మూడేళ్లుగా సమాచారం అందలేదని దరఖాస్తుదారు పేర్కొంటున్నారు. ఇదే సమయంలో ఇస్నాపూర్ ..మిగతా 2లో

# టేకుమట్లలో ఆగని ఇసుక దందా?



2

నిబంధనలు నీళ్లలోకి.. ఇసుక అక్రమార్కుల చేతిలోకి!

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో వందలాది ట్రిప్పుల తరలింపు?

వాగుల నుంచి యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు

అధికారుల నిఘా ఏమైంది?

సమీక్షలు ఎన్నో.. చర్యలు మాత్రం శూన్యమా?

# సులభంగా వేగిరంగా

అర్జీల పరిష్కారానికి వాట్సాప్ గ్రీవెన్స్ సెల్

జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**అదిలాబాద్/ఇచ్చోడ అక్షిత న్యూస్ :** ఆదిలాబాదు జిల్లా ప్రజల సమస్యలను సులభంగా, వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు తమ ఫిర్యాదులు, వినతుల కోసం ప్రతిసారీ కలెక్టరేట్‌కు రావాల్సిన ..మిగతా 2లో

## టేకుమట్లలో ఆగని ఇసుక దందా?

**నిబంధనలు నీళ్లలోకి.. ఇసుక అక్రమార్కుల చేతిలోకి!**

**ఇందిరమ్మ ఇళ్ల పేరుతో వందలాది ట్రిప్పుల తరలింపు?**

**వాగుల నుంచి యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు**

**అధికారుల నిఘా ఏమైంది?**

**సమీక్షలు ఎన్నో.. చర్యలు మాత్రం శూన్యమా?**



**భూపాలపల్లి,అక్షిత ప్రతినిధి :** నిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయా..? ఇసుక అక్రమ రవాణాదారులకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందా..? భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో చోటుచేసుకుంటున్న ఇసుక రవాణాపై స్థానికంగా తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతుల పేరుతో మొదలైన వ్యవహారం నిబంధనలకు విరుద్ధంగా భారీగా ఇసుక తరలింపునకు దారితీస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల అవసరాల పేరుతో ఇసుక తరలిస్తూ.. అదే అవకాశాన్ని అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒకే వాహనంతో పలుమార్లు ట్రిప్పులు నిర్వహిస్తున్నారనే ప్రచారం స్థానికంగా ఉంది. అసలు ఎన్ని ట్రిప్పులకు అనుమతి ఉంది..? ఎంత ఇసుక తరలించారు..? ఎంత మేర ఇసుకను వాస్తవంగా గృహ నిర్మాణాలకు వినియోగించారు..? అనే వివరాలను అధికారులు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది.

**వాగులే లక్ష్యంగా..?**

టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట, బూర్నపల్లి, ఆశిరెడ్డిపల్లి, ఎంపేడు శివారు ప్రాంతాల్లోని వాగుల నుంచి ఇసుక తరలింపు జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. చలివాగు, మానేరు వాగుల నుంచి ఇసుక తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎంత పరిమితిలో ఉన్నాయి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనుమతులు ఉన్న ప్రాంతాలను మించి ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయా..? రాత్రి వేళల్లోనూ ట్రాక్టర్ల రాకపోకలు కొనసాగుతున్నాయా..? వాహనాలకు సంబంధించిన ట్రిప్ రికార్డులు, అనుమతులు, రవాణా వివరాలను అధికారులు పరిశీలించారా..? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**చూసీచూడనట్టేనా?**

ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదులు, ఆరోపణలు ఉన్నప్పటికీ రెవెన్యూ, పోలీస్ శాఖలు క్షేత్రస్థాయిలో ఎంత మేరకు తనిఖీలు నిర్వహించాయన్నది ప్రశ్నార్థకంగా మారింది. సమీక్ష సమావేశాల్లో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ఆదేశాలు వస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి మారడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయంటూ స్థానికంగా ప్రచారం జరుగుతోంది. అయితే ఇది వాస్తవమా..? లేక కేవలం ఆరోపణలేనా..? అనే విషయాన్ని సంబంధిత అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది. రాజకీయ ఒత్తిళ్లు ఉంటే ఎవరి నుంచి ఉన్నాయి? చర్యలకు ఏది అడ్డంకిగా మారుతోంది? అన్నది కూడా చర్చనీయాంశంగా మారింది.

**ఇప్పటికైనా నిఘా పెంచాలి**

**నాగరాజు గౌడ్ బిజెపి మండల అధ్యక్షుడు**

ఇసుక తవ్వకాలు, రవాణాకు సంబంధించిన అనుమతులు, ట్రాక్టర్ల ట్రిప్పులు, ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిన ఇసుక వినియోగం తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని టేకుమట్ల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ కోరుతున్నారు. వాగుల నుంచి అనుమతులకు మించి ఇసుక తరలిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# రికార్డులన్నీ కమీషనర్ ఆధీనంలోనే...!

**మొదటి పేజీ తరువాయి...**

గ్రామపంచాయతీ పురపాలక సంఘంగా విలీనం కాగా.. విలీనం తర్వాత కూడా సంబంధిత సమాచారం అందలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో కీలక పరిణామంగా పటాన్‌చెరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి, ఆర్టీఐ చట్టం కింద మొదటి అప్పీల్ అధికారి జి. యాదగిరి 07 జూలై 2026న తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌కు అధికారికంగా లేఖ రాశారు. ఎంపీడీవో లేఖలో ఏముంది?



OFFICE OF THE MANDAL PRAJA PARISHAD PATANCHERU, SANGAREDDY DISTRICT

From,
G.Yadagiri
Mandal Parishad Development Officer &
1st Appellate Authority (RTI Act, 2005)
Mandal Praja Parishad Patancheru

To
The State Information Commissioner
Telangana State Information Commission
Samachara Hakku Bhavan,
Hyderabad

**Lr.No:A2/34/2026, dated: 07.07.2026**

Sir,

Sub:- MPP Patancheru – RTI Act 2005- 1st Appeal filed by Sri. Syed Majeed Ali, H.No:6-152/1, J.P. Colony, Patancheru, Sangareddy-509319 with regard to information sought from the then Gram Panchayat of MPP Patancheru now Merged into Isnapur Municipality under Urbanization by the Government – Records handed over to the newly formed Municipality - Information – Submitted – Regarding

Ref:- 1. Gazette No: 01, dated: 17.07.2025 of the Telangana Gazette Part IV-B Extraordinary published by Authority.
2. Chief Information Commissioner, Telangana State Information Commission Hyderabad, Case Nos: 15229&15231/SIC-PVSR/2022, dated: 27.06.2026.

//-

While referring to the subject and references cited, I submit that, the Government through the reference 1st cited, has merged the then Gram Panchayat Isnapur into Isnapur Municipality under Urbanization. Accordingly, all the records of the Gram Panchayat have been handed over to their respective Municipal Commissioners during the transition process.

Accordingly, I request the esteemed authorities of Telangana State Information Commission Hyderabad that, the Assistant Public Information Officer / Public Information Officer & Appellate Authority of the Municipal Commissioner, Isnapur Municipality may be directed to attend the above case as the records connected to the above case are under their custody.

Encls: As Above.

Yours faithfully
Mandal Parishad Development Officer
& 1st Appellate Authority
Mandal Praja Parishad Patancheru

Copy to the Commissioner, Isnapur Municipality to attend the above case with information.




లేఖలో 17జూలై 2025 తేదీ గల తెలంగాణ గెజిట్‌ను ప్రస్తావిస్తూ, అప్పటి ఇస్నాపూర్ గ్రామపంచాయతీని ప్రభుత్వం పట్టణీకరణ కింద ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేసిందని పేర్కొన్నారు. అంతేకాకుండా అత్యంత కీలకంగా గ్రామ పంచాయతీకి సంబంధించిన అన్ని రికార్డులను ట్రాన్సిషన్ ప్రక్రియలో సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు అప్పగించినట్లు ఎంపీడీవో రాష్ట్ర సమాచార కమిషన్‌కు రాతపూర్వకంగా తెలిపారు. ఇదే లేఖలో, కేసుకు సంబంధించిన రికార్డులు ప్రస్తుతం మున్సిపల్ అధికారుల ఆధీనంలో ఉన్నందున ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్/సంబంధిత ఏపీఐఒ, పీఐఒను సమాచార కమిషన్ విచారణకు హాజరు కావాలని ఆదేశించాలని రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఎంపీడీవో కోరారు. అంటే.. ఇంతకాలం రికార్డులు ఎవరి వద్ద ఉన్నాయనే అంశంపై నెలకొన్న సందిగ్ధతకు ఎంపీడీవో లేఖ ఒక ముఖ్యమైన అధికారిక ఆధారాన్ని చూపుతోంది.

**మరి ఆర్టీఐ దరఖాస్తుదారుడికి సమాచారం ఎందుకు అందలేదు?**

సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 7(1) ప్రకారం సాధారణంగా సమాచార అభ్యర్థనపై పీఐఒ 30 రోజుల్లోపు సమాచారం ఇవ్వాలి. లేదా చట్టబద్ధమైన కారణంతో తిరస్కరించాలి. నిర్ణీత కాలంలో సమాధానం ఇవ్వకపోతే అది చట్టపరంగా సమాచార నిరాకరణగా పరిగణించబడుతుంది. సమాచారం అందకపోతే దరఖాస్తుదారుడికి మొదటి అప్పీల్, తదుపరి రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించే అవకాశం చట్టం కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో 30 రోజుల్లో అందాల్సిన సమాచారానికి మూడేళ్ల సమయం పడటం ఎలా? అన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతోంది.

**విలీనం పేరుతో బాధ్యత మారుతుందా?**

ఇస్నాపూర్ గ్రామపంచాయతీ మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత పాత రికార్డులు కొత్త మున్సిపల్ వ్యవస్థకు బదిలీ అయినట్లు ఎంపీడీవో అధికారిక లేఖలోనే పేర్కొన్నారు. అయితే రికార్డులు ఒక కార్యాలయం నుంచి మరొక కార్యాలయానికి బదిలీ కావడం వల్ల ప్రజలు కోరిన సమాచార హక్కు మాత్రం ముగిసిపోదు. రికార్డు ప్రస్తుతం ఎవరి కస్టడీలో ఉందో.. సంబంధిత ప్రజా సమాచార అధికారి దానిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవాల్సిందే.

**ఇప్పుడు అసలు ప్రశ్నలు ఇవే..**

మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ సమాచారాన్ని ఇప్పటివరకు ఎందుకు అందించలేదు?

గ్రామపంచాయతీ రికార్డులు మున్సిపాలిటీకి అప్పగించబడ్డాయని ఎంపీడీవో అధికారికంగా చెబుతున్నప్పుడు.. సమాచారం ఇవ్వడంలో ఆలస్యం ఎందుకు జరిగింది?

రికార్డుల అప్పగింతకు సంబంధించిన హ్యాండోవర్/టేకోవర్ రికార్డు ఉందా?

ఆ రికార్డులు ప్రస్తుతం ఏ అధికారి ఆధీనంలో ఉన్నాయి?

సమాచారం ఇవ్వాల్సిన పీఐఒ ఎవరు?

రాష్ట్ర సమాచార కమిషన్ విచారణకు హాజరయ్యే మున్సిపల్ అధికారి వద్ద సంబంధిత రికార్డులు సిద్ధంగా ఉన్నాయా? ఇవన్నీ ఇప్పుడు ఇస్నాపూర్ పురపాలక సంఘం అధికారుల నుంచి స్పష్టత కోరుతున్న ప్రశ్నలుగా మారాయి.

**ఆర్టీఐ హక్కు.. కార్యాలయాల మధ్య బదిలీ ఫైలు కాదు!**

గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మార్పు పరిపాలనా వ్యవస్థలో జరిగే మార్పు మాత్రమే. కానీ ఒక పౌరుడు చట్టబద్ధంగా కోరిన సమాచారానికి సమాధానం ఇవ్వాల్సిన బాధ్యతను కేవలం "పాత కార్యాలయం -- కొత్త కార్యాలయం" అంటూ ఒకరిపై ఒకరు నెట్టుకునే పరిస్థితి రావడం ప్రజల సమాచార హక్కుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

ఇక్కడ మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ఎంపీడీవో 07జూలై 2026 అధికారిక లేఖే ఇప్పుడు రాష్ట్ర సమాచార కమిషన్ ముందున్న రికార్డుల పరిస్థితిపై కీలక ఆధారంగా నిలుస్తోంది. అందువల్ల రాష్ట్ర సమాచార కమిషన్ ఈ వ్యవహారంలో సంబంధిత మున్సిపల్ అధికారులను విచారణకు పిలిచి, రికార్డుల కస్టడీ, ఆర్టీఐ దరఖాస్తు పరిష్కారంలో జరిగిన ఆలస్యం, సమాచారాన్ని ఇప్పటివరకు ఎందుకు అందించలేకపోయారనే అంశాలపై స్పష్టత తీసుకురావాల్సిన అవసరం ఉంది. ప్రజలు కోరిన సమాచారం కోసం మూడేళ్లు వేచి చూడాల్సి వస్తే.. సమాచార హక్కు చట్టం ఉద్దేశమే ప్రశ్నార్థకంగా మారదా? అన్న చర్చ ఇస్నాపూర్‌లో మొదలైంది.

# సులభంగా వేగిరంగా

**మొదటి పేజీ తరువాయి...**

అవసరం లేకుండా, ఇంటి వద్ద నుంచే తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసు కెళ్లేలా ఈ డిజిటల్ వేదికను ఏర్పాటు చేసినట్లు కలె క్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు తమ ఫిర్యాదులను వాట్సాప్ నంబర్ 9492341947 కు మెసేజ్ రూపం లో పంపవచ్చని తెలిపారు. ఫిర్యాదుతో పాటు సమ స్యకు సంబంధించిన పూర్తి వివరాలు, సమస్య ఉన్న ప్రదేశం, చిరునామా, అవసరమైన ఆధారాలు, ఫొటో లు పంపించాలని సూచించారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును ప్రత్యేక బృందం నమోదు చేసి, వెంట నే సంబంధిత శాఖాధికారులకు పంపిస్తుందని తెలి పారు. ఫిర్యాదుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పు డు పర్యవేక్షిస్తూ, నిర్ణీత కాలపరిమితిలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఈ వాట్సాప్ గ్రీవెన్స్



సెల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఫిర్యా దులను మాత్రమే ఈ నంబర్‌కు పంపించాలని, అనవ సరమైన లేదా తప్పుడు సందేశాలను పంపవద్దని సూచించారు. 9492341947 నంబర్‌ను కేవలం వాట్సాప్ సేవల కోసం మాత్రమే వినియోగించాలని, ఈ నంబర్‌కు ఫోన్ కాల్స్ చేయరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు సమగ్ర విద్య

**ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యా అవకాశాలు కల్పించాలి**

**ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ అక్షిత బ్యూరో:** జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రుల సమావేశం మెదక్‌లోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అనేక రకాల సదుపాయాలను అందిస్తోందని తెలిపారు. ( ఏ ఎన్ ఐ ఎం సి ఓ)క్యాంపుల ద్వారా అవసరమైన ఉపకరణాలను అందిస్తున్నామని, అలాగే ఎస్కార్ట్ అలవెన్స్, రీడర్ అలవెన్స్, ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ వంటి సహాయాలను



అందిస్తున్నామని చెప్పారు. మెదక్ జిల్లాలోని 21 భవిత కేంద్రాల్లో 194 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. సాధారణ పాఠశాలకు వెళ్లలేని పిల్లలకు భవిత కేంద్రాల్లో అవసరమైన విద్యా సౌకర్యాలు కల్పిస్తున్నామని,( ఐ ఈ ఆర్ పి ) వారికి విద్యాబోధన చేస్తున్నారని పేర్కొన్నారు.

భవిత కేంద్రానికి కూడా రాలేని పిల్లల కోసం హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ ద్వారా వారి ఇళ్లకు వెళ్లి విద్యాబోధన చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం 63 మంది పిల్లలకు ఈ విధంగా విద్య అందిస్తున్నట్లు చెప్పారు.

భవిత కేంద్రాల్లో విద్యను అభ్యసించిన వారిలో ఇప్పటివరకు 46 మంది పిల్లలను తిరిగి సాధారణ పాఠశాలల్లోకి (మెయిన్‌స్ట్రీమింగ్) తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం జిల్లాలోని భవిత కేంద్రాల నిర్వహణకు గత సంవత్సరం ప్రభుత్వం రూ.1.06 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో జిల్లాలోని భవిత కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ఓర్పుతో వ్యవహరించడం, వారికి అవసరమైన సహకారం అందించడం, వారి ప్రతిభను గుర్తించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేయాల్సిన బాధ్యతను వివరించడం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, ఏ ఎం ఓ సుదర్శన్ మూర్తి , ఐఈ డ సీఎంఓ రాజు, ఏ ఎస్ ఓ నవీన్,మురళీమోహన్, మెదక్ ఎంఈఓ శంకర్, జిల్లాలోని ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు , జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రామన్నపేట ట్రస్మా మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**రామన్నపేట,అక్షిత ప్రతినిధి:** ట్రస్మా ( తెలంగాణ రికాగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) రామన్నపేట మండల నూతన కమిటిని గురువారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పాలకుర్ల వెంకటేశం సమక్షంలో జరిగిన సమావేశంలో మండల కమిటీ గౌరవ సలహాదారుగా తిరుగుల మల్లికార్జున్ ( వివేకానంద స్కూల్), గౌరవాధ్యక్షుడు గా గంగుల నరేందర్ రెడ్డి ( క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్), కమిటి ప్రెసిడెంట్ గా జె ఎస్ మార్టిన్ ( మదర్ థెరీసా స్కూల్), వర్కింగ్ ప్రెసిడెంట్ గా కనకాచారి ( చైతన్య విద్యాలయం, ఇంద్రపాలనగరం), ప్రధాన కార్యదర్శి గా నకిరేకంటి నాగరాజు ( నాగార్జున స్కూల్), కోశాధికారిగా కె. శ్రీధర్ ( పల్లవి స్కూల్) ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని శాలువాలతో, పూల మాలలతో సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, జిల్లా గౌరవ అధ్యక్షుడు మెరుగు మధు, జిల్లా నాయకులు మిర్యాల దుర్గా ప్రసాద్, కాసుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# ట్రస్మా రామన్నపేట మండల నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా జె.ఎస్. మార్టిన్..**

**ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి నాగరాజు**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రామన్నపేట మండల నూతన కమిటీని గురువారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పాలకుర్ల వెంకటేశం సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. మండల కమిటీ గౌరవ సలహాదారుగా తిరుగుల మల్లికార్జున్ (వివేకానంద స్కూల్), గౌరవాధ్యక్షుడిగా గంగుల నరేందర్ రెడ్డి (కృష్ణవేణి టాలెంట్ స్కూల్), అధ్యక్షుడిగా జె.ఎస్. మార్టిన్ (మదర్ థెరిసా స్కూల్), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కనకాచారి (చైతన్య విద్యాలయం, ఇంద్రపాలనగరం), ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి నాగరాజు (నాగార్జున స్కూల్), కోశాధికారిగా కె. శ్రీధర్ (పల్లవి స్కూల్) ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలల సమస్యల పరిష్కారం, ప్రైవేట్ విద్యాసంస్థల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలు అందించేందుకు సమష్టిగా కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, జిల్లా గౌరవ అధ్యక్షుడు మెరుగు మధు, జిల్లా నాయకులు మిర్యాల దుర్గా ప్రసాద్, కాసుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే

**ఇండియా కూటమి నేతలపై దౌర్జన్యానికి నిరసనగా ర్యాలీ**




**త్రిపురారం అక్షిత న్యూస్ అక్టోబర్ 8:** త్రిపురారం మండలంలో యూపీఏ కూటమి నేతలపై పోలీసుల దాడి నీ ఖండిస్తూ జాతీయ రహదారి పై నిరసన వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ, శంకర్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాష్ నేత. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషనర్ ను బర్తరఫ్ చేయాలని బీజేపీ నాయకులకు వ్యతిరేకంగా ర్యాలీని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలంపల్లి జానయ్య, మాజీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రక్త దాన శిబిరం ప్రారంభం

**నాగార్జున సాగర్ శాసనసభ్యులు జన్మదిన సందర్బంగా రక్త దాన శిబిరం ఏర్పాటు**



**త్రిపురారం అక్షిత న్యూస్8:** త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ను ప్రారంభించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాష్ నేత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆలంపల్లి జానయ్య, మాజీ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, యూత్ అధ్యక్షులు, మాజీ యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్నారు.

# ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన కొయ్యడ శేఖర్ గౌడ్



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్ :** చౌటుప్పల్ మండలం, తంగడపల్లి రెవెన్యూ పరిధిలోని 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల నుంచి కొంతమంది వ్యక్తులు అక్రమంగా మట్టిని తొలగించి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ రెడ్డి చెరువు, ఎఫ్ పి ఎల్ ప్రాంతాన్ని నింపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఈ విషయమై పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపాలిటీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్ ఎమ్మార్వో వీరాబాయికి వినతిపత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ చర్యల వల్ల ప్రభుత్వ భూములకు, చెరువు ఎఫ్.టి.ఎల్ పరిధికి నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. కావున సంబంధిత అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి భూముల పరిస్థితిని, మట్టి తరలింపు వ్యవహారాన్ని తక్షణమే విచారించగలరని కొయ్యడ శేఖర్ గౌడ్ కోరారు. అక్రమంగా మట్టి తొలగింపు, తరలింపునకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రెడ్డి చెరువు ఎఫ్.టి.ఎల్ ప్రాంత పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో ఆయన కోరారు.

## జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**జాయింట్ కలెక్టర్‌కి టీజేఏ జిల్లా కమిటీ వినతి**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని గత ప్రభుత్వం కేటాయించిన 23 ఎకరాల భూమిని వెంటనే పంపిణీ చేయాలని పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డికి డిపిఆర్ఓ గౌస్ పాషా కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా అధ్యక్షుడు నాగస్వామి టీజేఏ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ ఖాసిం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రషీద్ జిల్లా నాయకులు వాసం రాజేంద్ర ప్రసాద్ పవన్ వెంపటి నాయుడు ఎన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నున్నా మాధవరావుకి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం గ్రేయిన్ మార్కెట్ ట్రాలీ యూనియన్ అధ్యక్షులు నున్నా మాధవరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. నిన్న ఖమ్మం సన్నబడితే కళ్యాణ మండపంలో దశదినకర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై మాధవరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్జెసి కృష్ణ పగడాల నాగరాజు యాదవ్ కర్నాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రినిటీ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో ట్రినిటీ హై స్కూల్ కిడ్స్ జోన్లో చిన్నపిల్లలతో బతుకమ్మ సంబరాలను పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల బతుకమ్మ ఆటలు అలరించాయి. ఈ సందర్భంగా ట్రినిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టరు ఉజ్జిని మంజుల..మాట్లాడుతూ బతుకమ్మ అంటే కేవలం పూల పండుగ మాత్రమే కాదని మన బతుకును ఇచ్చే ప్రకృతిని, చెరువులను, మట్టిని ఆరాధించే ఒక గొప్ప సంస్కృతి పండుగ అని కొనియాడారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి తీరొక్క పూలతో గౌరమ్మను కొలుస్తూ, తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుక మన గ్రామీణ జీవన సౌందర్యాన్ని ప్రపంచానికి చాటి చెబుతుందన్నారు. ఈ పండుగ మనలో ఐక్యతను, ఆనందాన్ని, తోబుట్టువుల అనుబంధాన్ని మరింత పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోవ కుమారి పూజా రెడ్డి, కరుణ, బి స్వరూప, భార్గవి,మౌనిక, అరుణ, ఏ స్వరూప లు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని అన్నారం సెక్టార్ వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రం-1లో సీడీపీఓ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో వెంకటాద్రిపాలెం గ్రామస్థులు మాజీ సర్పంచ్ డి.ఏడుకొండలు, నాయకులు దాసరాజు నరేష్, డిసిసిబి డైరెక్టర్ సజ్జల రవీందర్ రెడ్డి సహకారంతో గురువారం ఘనంగా సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీడీపీఓ వేణుగోపాలరావు మాట్లాడుతూ టీచర్స్ ఖచ్చితంగా అంగన్వాడీ కేంద్రం విషయంలో సమయ పాలన పాటించవలెనని చెప్పారు. ప్రతి రోజూ సెంటర్ ను పరిశుభ్రంగా ఉంచుకొని మెనూ ప్రకారం లబ్ధిదారులకు వంట చేసి పెట్టాలని సూచించారు. అదేవిధంగా తల్లిదండ్రులకు, పెద్దలకు అంగన్వాడీ కేంద్ర ప్రాముఖ్యతను అవగాహన కల్పించి, ప్రీ స్కూల్ పిల్లల సంఖ్య పెరిగే విధంగా చూడాలని, ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లలో డేటా అప్డేట్ చేసుకోవాలని వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో లభించే పౌష్టికాహారంను లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకునేలా వారికి అవగాహన కల్పించారు. అదేవిధంగా గర్భిణీలు అందుబాటులో ఉన్న ఆహారంతోనే శ్రద్ధగా వివిధ ఆహారాలు తయారు చేసుకుని తినాలని, జంక్ ఫుడ్ కి దూరంగా ఉండాలన్నారు. షెడ్యూల్ ప్రకారం 3-6 సంవత్సరాల వయసున్న పిల్లలను సంసిద్ధత కార్యక్రమంపై పిల్లల తల్లిదండ్రులను భాగస్వాములను చేయడంపై అవగాహన, ఈసీసిఈ డే ప్రాముఖ్యత, స్థానికంగా లభించే చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు మన యొక్క ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని, పరిశుభ్రత, పారిశుద్ధ్యం తదితర అంశాలను గురించి వివరించారు. అదేవిధంగా సూపెర్వైజర్లు ప్రస్తుతం ఎక్కువగా వ్యాపిస్తున్న వైరల్ ఫీవర్స్ కారణంగా ,పరిశుభ్రత పాటించాలని, గర్భిణీ, బాలింతలు మంచి ఆహారం తీసుకొని, రక్తహీనత లేకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా సమతుల ఆహారం గురించి వివరించారు. పోషకాహార ప్రదర్శన స్టాల్,ప్రీ స్కూల్ స్టాల్ పెట్టారు. గర్భిణీ స్త్రీల కు చీర పూలు గాజులు పండ్లు పసుపు కుంకుమ లతో సీమతాలు ఘనంగా నిర్వహించారు మరియు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు సంధ్య, కె.నాగమణి, నజీమ బేగం మహ్మద్, వెంకటాద్రి పాలెం అప్పర్ ప్రైమరి స్కూల్ యాజమాన్యం సెక్టార్ టీచర్స్ కవిత, సునీత, యశోద, శారద, నసీమ, షబానా, ఝాన్సీ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ ప్రారంభం

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** నిర్మల్ జిల్లా ప్రజల సమస్యలను సులభంగా, వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులు, వినతుల కోసం ప్రతిసారీ కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఇంటి వద్ద నుంచే తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా ఈ డిజిటల్ వేదికను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు తమ ఫిర్యాదులను వాట్సాప్ నంబర్ 8317557897కు మెసేజ్ రూపంలో పంపవచ్చని తెలిపారు. ఫిర్యాదుతో పాటు సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు, సమస్య ఉన్న ప్రదేశం, చిరునామా, అవసరమైన ఆధారాలు, ఫొటోలు పంపించాలని సూచించారు.

ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును ప్రత్యేక బృందం నమోదు చేసి, వెంటనే సంబంధిత శాఖాధికారులకు పంపిస్తుందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్ణీత కాలపరిమితిలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

జిల్లా ప్రజలు ఈ వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఫిర్యాదులను మాత్రమే ఈ నంబర్‌కు పంపించాలని, అనవసరమైన లేదా తప్పుడు సందేశాలను పంపవద్దని సూచించారు. 8317557897 నంబర్‌ను కేవలం వాట్సాప్ సేవల కోసం మాత్రమే వినియోగించాలని, ఈ నంబర్‌కు ఫోన్ కాల్స్ చేయరాదని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ నూతన మండల కమిటీ ఎన్నిక

**నూతన కమిటీ ఎన్నికతో కాంగ్రెస్‌లో సందడి**

**పనిచేసే కార్యకర్తకు మొదటి ప్రాధాన్యత**

**నాంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి**



**నాంపల్లి, అక్షిత న్యూస్:** నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కమిటీకి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యుల అందరికీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలుపుతూ అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నూతన కమిటీ ఏర్పాటుకు సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను అని అలాగే నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ నియామక ప్రక్రియలో భాగస్వామ్యమైన నల్గొండ జిల్లా పార్టీ అధ్యక్షులు పున్నం కైలాష్ నేతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కమిటీలో నియమితులైన వారు. ఉపాధ్యక్షులుగా కలకొండ దుర్గయ్య, మేకల రమేష్, జనరల్ సెక్రెటరీగా ఈరమళ్ళ సందీప్, దామెర యాదగిరి, అంగిరేకుల పాండు, సెక్రెటరీగా వడ్లకొండ రమేష్, పానుగంటి వెంకటయ్య, వడ్లకొండ పర్వతాలు, ఎరుకల నాగేష్ గుండాల అంజయ్య, కోరే కిషన్, రేవెల్లి సుధాకర్, మల్లె పెల్లి సుధాకర్ రెడ్డి, గురుదోజు యాదమ్మ, రమావత్ లాస్య, సబి అరుణ, చిలుకూరి బిక్షం, నియమితులయ్యారు.

## శరన్నవరాత్రి మహోత్సవాల కోసం ముస్తాబైన

# నగునూరు శ్రీ దుర్గా భవాని ఆలయం

### కరీంనగర్ ప్రకాశం గంజ్ నుండి నగునూరు వరకు ఘనంగా శోభాయాత్ర

### అమ్మవారికి 8 కిలోల బంగారు ఆభరణాలు

### భక్తుల భాగస్వామ్యానికి పిలుపు







**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ శివారులోని నగునూరు గ్రామంలో విరాజిల్లుతున్న ప్రసిద్ధ శ్రీ పరివార సమేత శ్రీ దుర్గా భవాని దేవాలయం (శంకర మఠం) శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఫౌండర్, దేవాలయ వంశపారంపర్య చైర్మన్ వంగల లక్ష్మణ్ తెలిపారు. ఈ మేరకు గురువారం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వంగల లక్ష్మణ్ మాట్లాడారు. శ్రీశ్రీశ్రీ శృంగేరి పీఠాధిపతులచే అందించబడిన పట్టు వస్త్రాలు మంత్ర అక్షింతలతో గురువారం సాయంత్రం ఈ పవిత్ర శోభాయాత్ర ప్రకాశం గంజ్‌లోని శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం నుండి బయలుదేరి శ్రీ దుర్గా భవాని ఆలయం వరకు అత్యంత వైభవంగా కొనసాగుతుందని తెలిపారు. నగునూరు శ్రీ దుర్గా భవాని ఆలయం అత్యంత మహిమాన్విత శక్తి ఆలయం కావడంతో, అమ్మవారి మూల విగ్రహమునకు 8 కిలోల బంగారంతో సంపూర్ణ బంగారు ఆభరణాలు (కవచాలు) తయారు చేయాలని ఆలయ కమిటీ నిర్ణయించిందని, సమస్త భక్తులు అమ్మవారి కోసం తయారు చేస్తున్న బంగారు ఆభరణాల మహా యజ్ఞంలో భాగస్వాములై, తమకు తోచిన విధంగా కనీసం1 గ్రాము బంగారం సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అమ్మవారికి సమర్పించే బంగారం వల్ల ఆత్మశుద్ధి, పితృదోష నివారణ, సంతాన వృద్ధి, శ్రీ మహాలక్ష్మి కటాక్ష సిద్ధి, సర్వపాప విముక్తి అష్టైశ్వర్యాలు కలుగుతాయని తెలిపారు .

శరన్నవ రాత్రి మహోత్సవాల పూర్తి దైవ కార్యం. (అక్టోబర్ 10 నుండి 21 వరకు).

అక్టోబర్ 10, 2026 (శనివారం) రోజున అమ్మవారికి సంపూర్ణ అభిషేకం, ధ్వజారోహణం

**అక్టోబర్ 11, 2026 (ఆదివారం):**

ఉదయం 6:30 నుండి గురు వందనం, గోపూజ, పుణ్యాహవాచనం, గ్రహారాధన, కలశస్థాపన, చతుష్షష్టిచారపూజ, చండీహోమం, మంగళహారతి, కన్యా సువాసినీ పూజలు బ్రాహ్మీ అలంకరణ (హంస వాహనంతో) ,ప్రత్యేక అలంకరణలు

**అక్టోబర్ 12 - 15 :**

సోమవారం మాహేశ్వరి అలంకరణ (నంది వాహనం), మంగళవారం కుమారీ అలంకరణ (నెమలి వాహనం), బుధవారం వైష్ణవీ అలంకరణ (గరుడ వాహనం), గురువారం లలిత త్రిపుర సుందరి అలంకరణ.

**విశేష పూజలు (అక్టోబర్ 16 - 20):**

శుక్రవారం సరస్వతి అలంకరణ (మూలానక్షత్ర పూజ - హంస వాహనం), శనివారం ఇంద్రాణీ అలంకరణ (గజ వాహనం), ఆదివారం దుర్గా భవాని అలంకరణ (దుర్గాష్టమి, సద్దుల బతుకమ్మ - సింహ వాహనం), సోమవారం అన్నపూర్ణ అలంకరణ (మహార్నవమి), మంగళవారం విజయదుర్గా అలంకరణ (విజయదశమి - సాయంత్రం 5 గంటలకు శమీపూజ ,6 గంటలకు రామ్‌లీల).

**అక్టోబర్ 21, 2026 (బుధవారం):**

అర్ధనారీశ్వర అలంకరణ, సింహ , నంది వాహన సేవలతో పాటు, ఉదయం 10 గంటలకు దుర్గాభవాని సుందరేశ్వరుల పట్టాభిషేకం రథోత్సవం నేత్రపర్వంగా నిర్వహించబడతాయని వివరించారు. సమస్త భక్తులు ఈ దేవి నవరాత్రి ఉత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం దక్షిణామ్నాయ శృంగేరి శ్రీ శారదా పీఠం పరివార సమేత శ్రీ దుర్గా భవాని దేవాలయం ఆలయ ఫౌండర్ , దేవాలయ వంశపారంపర్య చైర్మన్ వంగల లక్ష్మణ్ తో పాటు శృంగేరి పీఠం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పిఏ మురళి కోరారు.

# ముందస్తు ప్రణాళికలు లేని అధికారులు

### ప్రమాదం అంచున ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ రోడ్డు

### బారి వాహనాల స్పీడుకు బలి కానున్న ప్రాంతవాసులు



**వరంగల్, అక్షిత బ్యూరో:** నష్టం జరిగాక చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు ఉండాలా, నష్టం జరగక ముందే ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగాల. అంటే నష్టం జరిగాకే చర్యలు చేపడతామన్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు.

**ప్రణాళికలు పకడ్బందీగా ఉండాలి**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతం సీకేఎం కళాశాల నుండి ఎనుమాముల మార్కెట్ బిల్లు దారిలో కింద సుమారు రెండు కిలోమీటర్ల మేర ఉన్న ఖాళీ స్థలంలో



అధికారులు గతంలో పూల మొక్కలు నాటి వాటిని తీయించారు. మరల వారం రోజుల క్రితం నుంచి చెట్లు నాటిస్తున్నారు.

**నీడ చాటున పొంచి ఉన్న ప్రమాదం**

కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారులను అక్షిత బ్యూరో చీఫ్ వివరణ కోరగా తాము పెట్టే చెట్లు బర్రెలు మేకలు మేయవని కేవలం నీడను, ఆహ్లాదాన్ని మాత్రమే ఇస్తాయని వీటికి ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. పైగా పెట్టే చెట్లకు రక్షణ కవచం ఏర్పాటు చేయాలి కదా అని అడిగితే అది కూడా సంక్షన్ అయ్యాయి త్వరలో వేస్తామన్నారు. ఇక్కడిదాకా బాగానే ఉంది, కానీ రక్షణకువచాలు (లోపలికి వెళ్లకుండా) ఏర్పాటు చేయకపోవడం వల్ల చెట్ల నీడకు పశు వులు,ఆహ్లాదానికి చిన్న పిల్లలు, వృద్దులు సేదతీరి చుట్టూ చూసుకోకుండా కిందికి దిగితే వెంటనే భారీ వాహనాలు ఢీకొట్టే ప్రమాదం ఉండదని తద్వారా పశువులు, మనుషులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు.

**ప్రాణ నష్టం జరిగే అవకాశాలు**

చుట్టూ మనుషులు గాని పశువులు గాని చేరకుండా ఇనుపకంచెలు ఏర్పాటు చేసినట్లయితే అటు పశువులు మనుషులు వెళ్లకుండా ఉండేందుకు అవకాశాలుంటాయి. అలా కాకుండా ఇలాగే చెట్లు పెట్టేసి వదిలేస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలుంటాయి దీనిని అధికారులు గ్రహించాలి. ఎందుకంటే ఈ ప్రాంతంలో వ్యవసాయ మార్కెట్ ఉన్నందున భారీ వాహనాలు వెళ్లే అవకాశాలున్నాయి. అలాగే అపార్ట్మెంట్లు సామాన్య జనం కూడా వీటివల్ల జరగడానికి జరిగితే చాలా నష్టం జరుగవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడి తల్లి దశదినకర్మ నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమళ్ళ రవికుమార్



**కాశిబుగ్గ,అక్షిత న్యూస్ :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వరంగల్ నివాసి మేకల కృష్ణ తల్లి మేకల కనక లక్ష్మి మరణించారని తెలుసుకొని వారి నివాసానికి దశదినకర్మకు వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ ప్రముఖ న్యాయవాది గుడిమళ్ళ రవికుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షులు బోలిశెట్టి అశోక్, రాష్ట్ర కన్వీనర్ వొడపల్లి శ్యామ్ కృష్ణ, ఉద్యమకారుల ఐక్య వేదిక అడహాక్ కమిటీ సభ్యులు రాంపెల్లి శ్రీనివాస చారి, ఎర్రం మనోహర్ రావు, జీనుగుల లక్ష్మణరావు, దేవేందర్ రెడ్డి,మాలతి లత, కిరణ్ రాజ్ సుమలత, కొడారి రవి, తదితరులు ఉద్యమకారులు నివాళులు అర్పించారు.

## తెలంగాణ జర్నలిస్టుల జేపసి జిల్లా ఉపాధ్యక్షుడిగా నడిగోటి కృష్ణ నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్



**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజెజెఏసి)యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన ప్రజాసాక్షి దినపత్రిక విలేఖరి నడిగోటి కృష్ణ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్టు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుంగ చాందిని ఒక ప్రకటనలో తెలియజేశారు. నూతనంగా నియమితులైన నడిగోటి కృష్ణ తక్షణమే బాధ్యతలు చేపట్టి జేఏసీ నియమ నిబంధనలను పాటిస్తూ క్రమశిక్షణతో పని చేయాలని సంస్థ చేపట్టే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆశయాలకు అనుగుణంగా యూనియన్లు, క్లబ్లు, అసోసియేషన్లు అన్ని వర్గాల జర్నలిస్టు మిత్రులను కలుపుకొని నిరంతరాయంగా కృషి చేస్తూ జేఏసీ ఆశయాలు నెరవేరేవరకు నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జర్నలిస్ట్ మిత్రులకి ధన్యవాదాలు తెలిపారు.

## పిల్లలకు బిస్కెట్లు పంపిణి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈదులగూడెం అప్పర్ ప్రైమరీ స్కూలు పిల్లలకు డ్రెస్సులు బిస్కెట్లు అరటి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బీఎం.నాయుడు, సీనియర్ సభ్యులు ఏచూరి మురహరి, ఆర్సి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమంలో ఎంఇఒ డి.ధర్మనాయక్, స్కూల్ హెడ్మాస్టర్ లాలు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఐదవ వార్డు కౌన్సిలర్ సుధాకర్ అరుణ, కాంగ్రెస్ ఇంచార్జి జవహర్ నాయక్, అంగన్వాడీ టీచర్ బొందు పార్వతి పాల్గొన్నారు.

## వేముల గ్రామంలో ప్రభుత్వ సంస్థలను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** మూసాపేట మండలం వేముల గ్రామ పంచాయతీ కార్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ సంస్థలను మండల ప్రత్యేక అధికారి గంప శ్రీనివాస్ గురువారం తనిఖీ చేశారు. ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది హాజరు, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి కార్యాలయ నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలోని ప్రభుత్వ సంస్థలను పరిశీలించారు. ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల సౌకర్యార్థం చేతులు కడుక్కునే ట్యాపులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గుర్తించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి ఆహారం నాణ్యతను పరిశీలించారు. తనిఖీ సమయంలో చిన్నారులు నిద్రలో ఉన్నారు. పల్లె దవాఖానాను సందర్శించి సిబ్బంది హాజరు, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. తనిఖీ సమయంలో వైద్యాధికారి రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలను తెలుసుకోగా, సేవలపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. కంప్యూటర్ గది, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో అదనంగా మూడు తరగతి గదులు, గ్రంథాలయం, భోజనశాల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా సంబంధిత సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులతో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రం, పల్లె దవాఖానాలో అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు.

## భూగర్భ జలాలను సంరక్షిస్తూ ఆయిల్‌పామ్ సాగు చేయాలి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల్లో ఆయిల్‌పామ్ రైతులు భూగర్భ జలాలు, నీటి వనరులను సంరక్షించుకుంటూ బిందు సేద్యం ద్వారా శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. తక్కువ నీటితో అధిక లాభాలు పొందే పంటల వైపు రైతులు దృష్టి సారించాలని, జిల్లాలో ఎగుమతులకు అవకాశమున్న పంటలను ప్రోత్సహించాలని అన్నారు.

గీసుకొండ మండలం కొనేమాకులలోని పీడీఆర్ గార్డెన్స్‌లో గురువారం వరంగల్ జిల్లా ఆయిల్‌పామ్ రైతుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీటి వినియోగం అవసరమయ్యే పంటల వైపు వెళ్లకుండా, నీటి పొదుపు పద్ధతులను అవలంబించాలని తెలిపారు.

కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ రైతులు, వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న రూ. ఆయిల్‌పామ్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉద్యాన అధికారులు రాకేష్, జ్యోతి, మానస తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలకు ఘన చరిత్ర

**ప్రభుత్వ విప్ శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**కళాశాలలో వైభవంగా ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు**

**విద్యార్థినులకు యూపీఎస్సీ శిక్షణ, నూతన కోర్సులు అందుబాటు**



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** స్థానిక ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, మహిళా విద్యారంగంలో నాణ్యమైన విద్యను అందిస్తూ ఈ కళాశాల ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలంగాణ ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. దసరా నవరాత్రులను పురస్కరించుకొని కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల యాజమాన్యంతో పాటు విద్యార్థినులకు, ఉపాధ్యాయులకు దసరా, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1988లో ప్రారంభమైన ఈ చారిత్రక విద్యాసంస్థ ద్వారా ఇప్పటివరకు వేలాది మంది



గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థినులు విద్యనభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని కొనియాడారు. ఉన్నత విద్య కోసం స్థానిక ఆడబిడ్డలు హైదరాబాద్ వంటి మహానగరాలకు వెళ్లకుండా, స్థానికంగానే అత్యుత్తమ ప్రమాణాలతో డిగ్రీ విద్యను అందించడంలో ఈ కళాశాల కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రతి ఏటా కళాశాలలో దసరా వేడుకలను ఒక పండుగలా గత 15 సంవత్సరాలుగా వైభవంగా నిర్వహించడం సంప్రదాయంగా వస్తోందని, ఈ ఏటా కూడా ఎన్ఎస్‌యూఐ, కళాశాల యాజమాన్యం సమన్వయంతో సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.

విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కళాశాలలో ఇప్పటికే నూతన జాబ్ ఓరియెంటెడ్ కోర్సులను ప్రవేశ ప్రవేశపెట్టడం జరిగిందని, మరికొన్ని కొత్త కోర్సులు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. దేశంలోనే అత్యున్నత సర్వీసులైన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలకు అవసరమైన ప్రత్యేక శిక్షణను కూడా కళాశాల విద్యార్థినులకు స్థానికంగానే అందించేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడించారు. అంతేకాకుండా, విద్యార్థినుల సౌకర్యార్థం వచ్చే ఏడాది కళాశాలకు పక్కా రూఫ్ టాప్ (పైకప్పు) ఏర్పాటు చేయిస్తామని, అందుకు ఎంత ఖర్చైనా భరించేందుకు తాము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ముకుందం రమేష్, శివజోగి, అనుప శేఖర్ , నాయకులు అవేజ్, ఎన్ పి నేహా శ్రీ, కృష్ణకాంత్ రెడ్డి, సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, అధ్యాపక బృందం, తో పాటు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని బతుకమ్మ పాటలతో సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

# చౌటుప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**

**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** కాంగ్రెస్ నేతల అరెస్టు అప్రజాస్వామికమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఓటు చోరీకి పాల్పడుతున్నారంటూ కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం సీఈసీ పై ఆరోపణలు చేస్తూ పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మరియు ఇండియా కూటమి నేతలు చేపడుతున్న నిరసనలకు మద్దతుగా శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరసన కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారిపై



బైఠాయించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ... ఢిల్లీలో కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల అరెస్టు దారుణమన్నారు. శాంతియుత ధర్నాపై దౌర్జన్యం చేయడం అప్రజాస్వామికమని ఆయన మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం ఓటు హక్కును కాలరాస్తుందని ఆయన ఆరోపించారు.

ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నేతల అరెస్టులు, లాఠీచార్జీలను నిరసిస్తూ తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పర్నె శివారెడ్డి, జిల్లా కార్యదర్శి చింతల సాయిలు, మాజీ అధ్యక్షులు బక్క శ్రీనాథ్, సుర్వి నరసింహ గౌడ్, రిక్కల మహేందర్ రెడ్డి, పాక చిరంజీవి, బద్రి గాలయ్య, పస్తం గంగరాములు, మీసాల నరసింహ, పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం సత్తయ్య,బొబ్బిలి రాజేందర్,దుబ్బాక ఆకాష్ రెడ్డి, బండమీది ఎల్లయ్య, కొరవని లింగస్వామి, వీరముల సత్తయ్య, బుడిగే బాలకృష్ణ, మాదాని గోపాల్ ,వర్కాల వెంకటేష్, వెంకట్ కుమార్, రవికాంత్ రెడ్డి, కరెంటు శంకర్ నాయక్, జక్కడి వెంకట్ రెడ్డి, చెక్క మల్లయ్య, మేకల దేవేందర్ రెడ్డి, లందగిరి యాదయ్య, బుడుగు వెంకటేశం, పోలోజు శ్రీనివాస్ చారి, నరసింహ మాదాని ఎల్లప్ప, ఎండి ఎజాస్ పాషా,పాశం కృష్ణ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి




**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే పకడ్బందీ ప్రణాళిక**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నిర్మల్, అక్షిత ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచి, విద్యా ప్రమాణాలను మరింత పెంచేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన అందించాలని సూచించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం విద్యాశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో ప్రగతి సాధించేలా బోధన కొనసాగించాలని, విద్యార్థుల అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని అన్నారు. క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి, విద్యార్థులు ఏయే అంశాల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి, ఆయా అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.



విద్యార్థుల్లో పాఠ్యాంశాలపై ఆసక్తి పెరిగేలా వినూత్న బోధనా పద్ధతులను అనుసరించాలని కలెక్టర్ తెలిపారు. కేవలం సిలబస్ పూర్తి చేయడానికే పరిమితం కాకుండా, విద్యార్థులు పాఠ్యాంశాలను పూర్తిగా అర్థం చేసుకునేలా బోధన సాగాలని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి, వారి సామర్థ్యాలకు అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తరచూ పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను గుర్తించి, వారి తల్లిదండ్రులు, పోషకులతో మాట్లాడి గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు. బోర్డు పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికతో సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలపై విద్యార్థుల్లో భయం, ఆందోళన లేకుండా ఉపాధ్యాయులు వారికి ధైర్యం కల్పించాలని అన్నారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, అవసరమైన ప్రత్యేక తరగతులను నిర్వహించి, మెరుగైన ఫలితాలు సాధించేలా నిరంతరం మార్గనిర్దేశం చేయాలని సూచించారు.

విద్యాబోధనతో పాటు పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణం ఉండేలా చూడాలని తెలిపారు.

సమావేశంలో పాఠశాలల్లో విద్యాబోధన, విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యం, వెనుకబడిన విద్యార్థుల కోసం చేపడుతున్న ప్రత్యేక బోధన, బోర్డు పరీక్షల సన్నద్ధత తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చౌటుప్పల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్**



చౌటుప్పల్/ అక్షిత న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ పాల్గొని మాట్లాడుతూ... చౌటుప్పల్ మండల కేంద్రానికి 7మండలాలకు విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి వస్తారని,సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, నల్గొండ, భువనగిరి ప్రాంతాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని ఈ మధ్యకాలంలో సంక్షేమ హాస్టళ్లో సందర్శనలో భాగంగా విద్యార్థులు తెలియజేశారని ఆయన చెప్పారు. జిల్లాలో రెగ్యులర్ వార్డెన్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఇన్చార్జిల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో జిల్లాలోని కొంతమంది వార్డెన్లు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ మధ్యకాలంలో ఒక మండల కేంద్రంలో జరిగిన విషయాన్ని గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు కొందూరి వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ మునుగోడు నియోజకవర్గ సభ్యులు ఉదయ్ , చౌటుప్పల్ మండల నాయకులు దాసరి మనోహర్ , మన్నన్ ,లక్ష్మీ సాయి ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ వెల్ఫేర్ కమిటీ నియమకాల్లో రాజకీయాలు

**తమ అనుచరులకే అవకాశం కల్పించాలని అధికారులపై తీవ్ర ఒత్తిడి**

**కమిటీ నియమకాల్లో కీలక వ్యక్తి సిఫారసులకు ససేమిరా? కమిటీల ఎంపికలో జాప్యం**

**మూడు సంవత్సరాలు దాటిన కమిటీల నియాకాల్లో రాజకీయ నీలి నీడలు**

వరంగల్, అక్షిత బ్యూరో: ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ గత సంవత్సరన్నర కాలం నుంచి చైల్డ్ వెల్ఫేర్ కమిటీల నియామకాల కోసం నోటిఫికేషన్ ఇచ్చి వివిధ స్థాయిల్లో పరీక్షల నిర్వహణ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ మరల రెండవసారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ మూడోసారి ఇంటర్వ్యూలు 2026 సెప్టెంబర్ రెండవ వారంలో చివరిదశ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపిన అధికారిక వెబ్సైట్ అక్టోబర్ రెండోవారం గడుస్తున్న నోటిఫికేషన్ ఇచ్చి యాదాదిన్నర అవుతున్న పూర్వపు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కాల పరిమితి మూడు సంవత్సరాలు గడిచి మరో మూడు సంవత్సరాలు గడిచినా కమిటీ ఒక పర్యాయానికి, నియామకమై రెండు పర్యాయాలు పూర్తి చేసుకున్న ఇప్పటివరకు ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం అధికారికంగా చెప్పిన ఎంపికలు జరగకపోవడంపై ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అనుసత్వం బాలల హక్కుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లమవుతోంది.

బాల కార్మికులు బాల్యవివాహాలు బాండెడ్ లేబర్ బాలల అక్రమ రవాణా బాలికలపై లైంగిక దోపిడీ వెట్టి చాకిరీ విముక్తి, వంటి బాలలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు జ్యుడిషియల్ గా బాధ్యతలు నిర్వహించే కమిటీ పద్ధతి ప్రకారం లేకపోవడంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి బాలల హక్కుల ఉద్యమకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాత కమిటీలు పూర్తిస్థాయిలో పనిచేయక వారు గతంలో చేసిన కొన్ని పొరపాట్ల కారణంగా కనీసం బెంచ్ కి కూడా రాకుండా ఫోక్ సో, బాల్యవివాహాలు, అక్రమ రవాణా వంటి కేసులు ఆలస్యం అవుతున్నాయి. నిర్ధారణ చేయవలసిన కమిటీలు సక్రమంగా విధులు నిర్వహనా లేక అభాగ్యులు అన్యాయాలకు గురవుతున్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా చర్యలు చేపట్టకపోవడంపై దీనిపై రాజకీయ నీడలు కమ్ముకోవడం తాము అనుకున్న వారిని నియమించేందుకు మంత్రులు ఎమ్మెల్యేలు పూర్తిస్థాయిలో ప్రయత్నాలు సాగిస్తు తమ అనుచరులు లేకపోవడంపై వాయిదాలు వేస్తున్నట్లు సమాచారం.

ఈ కమిటీ నియామకాల్లో ప్రధానంగా కీలక పాత్ర పోషించే విశ్రాంత న్యాయమూర్తి న్యాయంగా లిస్ట్ ఎంపిక చేసినట్లు దానిని రాష్ట్ర ప్రభుత్వం లో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు వివిధ హోదాల్లో పనిచేస్తున్న చైర్మన్లు ఉన్నతస్థాయి అధికారులు ఒత్తిడి తెచ్చి తామనుకున్న వారికే పదవులు ఇవ్వాలని తామనుకున్న వారిని కమిటీల్లో నియమించాలని ఒత్తిడి తెచ్చినట్టు సమాచారం. దీనికి సదరు అధికారి విశ్రాంత న్యాయమూర్తి ససేమిరా అనడంతో ఎంపిక ప్రక్రియ ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తుంది. దీనిపై న్యాయవిచరణ జరిపించి నిజమైన అర్హత గల అభ్యర్థులను ఎంపిక చేసి బాలల హక్కులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆశవాహకులు కోరుతున్నారు. తప్పుడు మార్గంలో అభ్యర్థులను నియమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే న్యాయపరమైన పోరాటానికి ప్రస్తుతం పైరవీలు చేస్తున్న నాయకులు అధికారులు బాధ్యత వహించవలసి వస్తుందని స్పష్టం అవుతోంది.

## కమలాపూర్లో ఎస్ఆర్ యూనివర్సిటీ మెగా కిసాన్ మేళా...

**కాంగ్రెస్ యువనాయకుడు విష్ణు రెడ్డి**




కాజీపేట్, అక్షిత ప్రతినిధి: హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని రైతు వేదికలో ఎస్ఆర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మెగా కిసాన్ మేళా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు, యువనాయకుడు విష్ణు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు ఉపయోగపడే జాన్ డీర్ నూతన మోడల్ ట్రాక్టర్ను ఆయన ప్రారంభించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతికత, వ్యవసాయ యంత్ర పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు.

ఎస్ఆర్ యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులు రైతులతో నేరుగా మాట్లాడి ఆధునిక సాగు పద్ధతులు, పంటల యాజమాన్యం, వ్యవసాయంలో సాంకేతికత వినియోగం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, ఎస్ఆర్ యూనివర్సిటీ అధ్యాపకులు, వ్యవసాయ విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

## మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** డంపింగ్ యార్డు సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో స్వచ్ఛ్ భారత్ మిషన్ లో డంపింగ్ యార్డును ప్రక్షాళన చేసేందుకు రూ.17 కోట్ల నిధులు కేటాయించామని స్పష్టం చేశారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా గురువారం 52 వ డివిజన్ లో మేయర్ పర్యటించారు. క్రిస్టియన్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ సరిల్ల రాజకుమారి ప్రసాద్ తో కలిసి 24 లక్షల సుడా నిధులతో ఎస్.డబ్లు.జీ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. డివిజన్ లో డ్రైనేజీ సమస్యను తనిఖీ చేసి పరిశీలించారు. చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో నగరపాలక సంస్థలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టి ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. తమ పాలకవర్గం ఏర్పడితే దంపు యార్డు సమస్యను పరిష్కరిస్తామని మాట ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం పూర్తి స్థాయిలో డంపింగ్ యార్డును తొలగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. స్వచ్ఛ్ భారత్ మిషన్ లో 17 కోట్ల కేటాయించి టెండర్ పూర్తి చేసి ఈఎన్ సి అనుమతి కూడ పొందామని స్పష్టం చేశారు. త్వరలోనే బయోమైనింగ్ పనులను ప్రారంభం చేసి డంపు యార్డు చెత్తను ప్రక్షాళన చేస్తామని తెలిపారు. అంతే కాకుండా యూసిఎఫ్ పథకం లో కూడ డంపు యార్డు కోసం మరో 80 కోట్ల ప్రతిపాదనలు పెట్టి టెండర్ ప్రక్రియ చేస్తున్నట్లు తెలిపారు. యూసిఎఫ్ స్కీంలో కూడ చెత్త ప్రాసెసింగ్ ప్రక్రియ ద్వారా డంపింగ్ యార్డును మొత్తం తొలగించేలా తమ పాలకవర్గం ముందుకు సాగుతుందని తెలిపారు. 52 వ డివిజన్ అభివృద్ధి కోసం యూఐడీఎఫ్ కింద 1 కోటి రూ. కేటాయించామని టెండర్లు పూర్తి డివిజన్ లో అభివృద్ధి పనులను ప్రారంభం చేస్తామని స్పష్టం చేశారు. బండి సంజయ్ కుమార్ సూచన మేరకు గణేష్ ఉత్సవాలు, నిమజ్జన వేడుకలు ఏలాగైతే నిర్వహించామో గతం కంటే రెట్టింపుగా ఆడబిడ్డల సంస్కృతి, సాంప్రదాయ పండగ బతుకమ్మ కు నగరపాలక సంస్థ ఆద్వర్యంలో అధిక సంఖ్యలో నిధులను కేటాయించి ఘనంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అలాగే దసరా, దేవి నవరాత్రి ఉత్సవాలను కూడ ఘనంగా చేపడుతామని తెలిపారు. నగర వ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు కన్నుల పండగలా సాగే బతుకమ్మ వేడుకలకు 66 డివిజన్లలో బతుకమ్మ పాయింట్లతో పాటు చివరి రోజు నిమజ్జనం పాయింట్ల వద్ద కూడ భారీ ఏర్పట్లు చేసి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. అర్బన్ చాలేంజ్ ఫండ్ స్కీంలో పలు ప్రాజెక్టుల ప్రతిపాదనల పై టెండర్ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. త్వరలోనే యూసిఎఫ్ నిధులతో నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి నగరాన్ని సుంధర నగరంగా మార్చేందుకు తమ పాలకవర్గం కృషి చేస్తుందని తెలిపారు. అంతే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాకారంతో మరిన్ని నిధులు తెచ్చి నగరాన్ని మాడల్ నగరంగా మార్చుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

## దేవలమ్మ నాగారం సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్




**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని దేవలమ్మ నాగారం సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజలకు చట్టాలు, న్యాయపరమైన సలహాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ గంధం నాగరాజు హాజరై మాట్లాడారు. గ్రామ ప్రజలకు న్యాయపరమైన సలహాలతో పాటు బాల్యవిహాలపై, బాల కార్మికుల నిర్మూలనపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాల వాడకంతో జరిగే అనర్థాలు, ప్రజల ప్రాథమిక హక్కులు, బాధ్యతలతో పాటు చట్టాలపై సెక్షన్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, దోనూరి కిరణ్ రెడ్డి, ఫాతిమా, మహిళలు, యువకులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ విద్యను బోధనలో భాగం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య




**అక్షిత బ్యూరో, మంచిర్యాల :** ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు డిజిటల్ విద్యా విధానాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని, తరగతి గది బోధనలో సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కార్మల్ ఉన్నత పాఠశాల, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, శక్తి ఐటిఐ, నస్పూర్ మండలం శ్రీరాంపూర్ ప్రాంతంలో గల అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ లలో జిల్లాలోని భౌతిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ల కోసం "ది బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్" అంశంపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనకు కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ వనరులను బోధనలో సమర్థవంతంగా వినియోగించడం ద్వారా విద్యార్థులలో ఆసక్తి, అవగాహన, సృజనాత్మకత పెంపొందించవచ్చని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను వినియోగిస్తూ హైస్కూల్ విద్యను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక కార్యక్రమమైన ఖాన్ అకాడమీను ఉపాధ్యాయులు విస్తృతంగా వినియోగించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను కేవలం శిక్షణ కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, పాఠశాల స్థాయిలో నిరంతరం బోధనలో భాగం చేయాలని తెలిపారు. తద్వారా విద్యార్థులకు మెరుగైన అభ్యసన అవకాశాలు కల్పించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోర్స్ కో-ఆర్డినేటర్ జంబోజు సత్తయ్య, కోర్స్ ఇన్‌చార్జ్ రాజేశం, జిల్లా రిసోర్స్ పర్సన్స్ రాజన్న, అర్క కుమార్, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జలశిరి పనులు వేగవంతం చేయాలి

## ప్రతి పంచాయతీలో ఈ నెల 20లోగా 20 సోక్‌పిట్లు పూర్తి చేయాలి

## డీపీఓ శ్రీనివాస్ ఆదేశం



**లోకేశ్వరం, అక్టోబర్ 8 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలో వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జలశిరి కార్యక్రమం పనులను వేగవంతం చేయాలని డీపీఓ శ్రీనివాస్, ఆదేశించారు. గురువారం లోకేశ్వరం మండలంలోని గాడ్‌చందా, కనకాపూర్, జోహార్‌పూర్,ధర్మోరా,నగర్, గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న జలశిరి పనులను ఎంపీఓ సోలామాన్ రాజ్‌తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యతను పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన డీపీఓ..వృథాగా వెళ్లే వర్షపు నీటిని ఒడిసిపట్టి భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలమట్టాలను పెంచుకోవచ్చని వివరించారు. మ్యాజిక్ సోక్‌పిట్లు,ఫారం పాండ్లు, డ్రెయిన్ ఎండ్ సోక్‌పిట్ల నిర్మాణంతో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అనంతరం ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో డీపీఓ సమావేశమై జలశిరి పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ నెల 20లోగా ప్రతి గ్రామ పంచాయతీలో 20 సోక్‌పిట్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలోఎంపీఓ సోలామాన్ రాజ్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కరిపే శోభారాణి,శ్యాంసుందర్, బచ్చన్న,మామిడి సంజీవ్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు,రాజన్న,రాజేశ్వరి, ప్రియాంక,సిబ్బంది తదితరులు ఉన్నారు...

# విద్యార్థుల ఆరోగ్యం, మానసిక వికాసమే లక్ష్యం

## ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ



**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** విద్యార్థుల శారీరక ఆరోగ్యం, మానసిక వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పౌష్టిక అల్పాహార కార్యక్రమాన్ని గురువారం మందమర్రి లోని సింగరేణి హైస్కూల్‌లో ఘనంగా ప్రారంభించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. రేపటి పౌరులైన విద్యార్థుల ఆరోగ్యం, చదువును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పౌష్టిక అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. ఉదయాన్నే పోషకాహారం తీసుకోవడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరిగి, చదువుపై ఆసక్తి మెరుగుపడుతుందని తెలిపారు. మందమర్రిలో ఏర్పాటు చేసిన సెంట్రల్ మోడ్రన్ కిచెన్ ప్రారంభోత్సవం రోజునే సింగరేణి పాఠశాల విద్యార్థులకు కూడా అక్కడి నుంచి అల్పాహారం అందించాలని కోరామని, ప్రస్తుతం ఆ అవకాశం అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు, సింగరేణి యాజమాన్యం తమ సామాజిక బాధ్యతగా సీఎస్ఆర్ కింద రూ.50 కోట్ల భారీ నిధులను 7, 8 మోడ్రన్ కిచెన్ సెంటర్లకు అందించిందని జీఎం వెల్లడించారు. అలాగే మంచిర్యాల జిల్లాలోని మోడ్రన్ కిచెన్ సెంటర్‌కు రూ.7.5 కోట్లను అందించినట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో, అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన నిపుణులైన వంటవారితో విద్యార్థులకు ఆహారాన్ని సిద్ధం చేస్తున్నారని తెలిపారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా సీఎస్ఆర్ నిధుల ద్వారా పరిసర ప్రాంతాల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిధులు కేటాయించడం ఎంతో తృప్తినిస్తోందని తెలిపారు. విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉంటూ చదువుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం జీఎం ఎన్. రాధాకృష్ణ పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాల సిబ్బంది పెంచుతున్న కూరగాయలు, పండ్ల మొక్కలను పరిశీలించి వాటి సంరక్షణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. కోతుల బెడద నుంచి మొక్కలను రక్షించేందుకు అవసరమైన ప్రాంతాల్లో మెష్ ఏర్పాటు చేయాలని ఫారెస్ట్ అధికారి నవీన్, సివిల్ అధికారి మదీనా భాషకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.